భారతీయ విద్యార్థుల సృజనాత్మకతకు ప్రోత్సాహం

భారతీయ విద్యా విధానం విద్యార్థుల్లోని సృజనాత్మకత ప్రయోగాత్మకతలను ప్రోత్సహించేదిగా ఉండాలని నా అభిప్రాయం. అందుకే రాబోయే మూడు సంవత్సరాల్లో రెండు మిలియన్ల భారతీయ విద్యార్థులకు ఎమర్జింగ్ టెక్నాలజీలో ఉపకార వేతనంతో కూడుకున్న ఆన్‌లైన్ శిక్షణ ఇవ్వాలని గూగుల్ నిర్ణయించింది. తద్వారా వారిలో ఉద్యోగ సంసిద్ధతను పెంచాలని భావిస్తున్నాం.

- సుందర్ పిచాయ్. సీఈవో, గూగుల్

మా చిరునామా: చదువు
ఈనాడు ప్రధాన కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్,
అబ్దుల్లాపూర్‌మెట్ మండలం,
రంగారెడ్డి జిల్లా - 501 512
edc@eenadu.in

చదువు

స్కాలర్‌షిప్

ముఖ్యమైన తేదీలు

ఉడాసిటీలో
వివరాల నమోదు చివరి తేది: జనవరి 31, 2018
సవరణలకు గడువు: ఫిబ్రవరి 1, 2018
అభ్యర్థిత్వం ఖరారు తేది: ఫిబ్రవరి 8, 2018
తరగతులు ప్రారంభం: ఫిబ్రవరి 14, 2018

ప్లూరల్‌సైట్‌లో
వివరాల నమోదు ప్రక్రియ ప్రారంభమైంది.
గడువు తేదీలు ఇంకా ప్రకటించలేదు.

Google పిలుస్తోంది!

'గూగుల్‌లో జాబ్ కొట్టాలిరా... అదే నా టార్గెట్!' తరచూ క్యాంపస్‌ల్లో వినిపించే మాట ఇది. ఇప్పుడా అవకాశం మరింత చేరువైంది. 1.3 లక్షలమంది భారతీయ విద్యార్థులకు ఉపకారవేతనంతో కూడిన అంతర్జాతీయ స్థాయి శిక్షణ ఇవ్వాలని గూగుల్ నిర్ణయించింది. సెర్చ్‌ఇంజిన్ స్థాయికే పరిమితం కాకుండా ప్రజల జీవనప్రమాణాలు, నాణ్యతలను మెరుగుపరిచే సామాజిక సంస్థగా రూపొందే క్రమంలో గూగుల్ వేస్తున్న అడుగులు ఇవి.

అధునాతన టెక్నాలజీ అభివృద్ధి, వినియోగ రంగాల ప్రారంభ పరిశ్రమల స్థాపనలో అమెరికా తర్వాతి స్థానంలో మనదేశమే ఉంది. ఈ విషయంలో 2021 నాటికి అమెరికాని అధిగమించే అవకాశాలూ కనిపిస్తున్నాయి. కొత్త టెక్నాలజీలను ఆదరించి, ఉపయోగించడంలో భారతీయులు ముందున్నారు. కానీ వినూత్నత్వంలో చైనా కంటే వెనుకబడి ఉన్నారు. ఈ రంగంలో కూడా భారతీయులను ప్రోత్సహించేందుకు ఆన్‌లైన్‌లో అగ్రగామి శిక్షణ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుని గూగుల్ ఇప్పటికే దాదాపు 2,60,000 మందికి అవకాశం కల్పించింది. ఆన్‌లైన్ శిక్షణ సంస్థ ఉడాసిటీ ద్వారా మన డెవలపర్లు గూగుల్ సంస్థ రూపొందించిన కోర్సుల్లో శిక్షణ పొందారు.

ఈసారి ఆన్‌లైన్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీలో శిక్షణ అందించే ప్రముఖ సంస్థ ప్లూరల్‌సైట్ వెబ్‌సైట్ ద్వారా 1,00,000 మందికి, ఉడాసిటీ వేదికపై 30,000 మందికి శిక్షణ ఇప్పించాలని గూగుల్ నిర్ణయించింది. ఆ మేరకు ప్రకటన చేసింది. ఈ సమయంలో స్కాలర్‌షిప్‌లను కూడా అందిస్తుంది. ఎమర్జింగ్ టెక్నాలజీపై ఈ శిక్షణ ఉంటుందని గూగుల్ ఉత్పత్తుల అభివృద్ధి, భారతీయ శిక్షణ విభాగం అధిపతి విలియమ్ ఫ్లోరెన్స్ వెల్లడించారు. ఈ అవకాశం వినియోగించుకుంటే భారతీయ విద్యార్థులు, ఉద్యోగులు ప్రపంచ స్థాయిలో నాణ్యమైన, అధునాతన మెలకువలు కలిగిన నిష్ణాతులుగా మారతారు.

ప్లూరల్‌సైట్ ద్వారా మొదట తమ సాంకేతిక మెలకువల స్థాయిని అభ్యర్థులు బేరీజు వేసుకోవచ్చు. తదనుగుణంగా ఆండ్రాయిడ్ డెవలపర్, మొబైల్ ఇంటర్‌నెట్ స్కిల్స్, క్లౌడ్ ఆర్కిటెక్చర్, డేటా ఇంజినీరింగ్ అనే నాలుగు ముఖ్యమైన రంగాల్లో తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవచ్చు.

ఈ స్కాలర్‌షిప్ ఆధారిత శిక్షణ కార్యక్రమం ద్వారా గూగుల్, ప్లూరల్‌సైట్, ఉడాసిటీ సంస్థల్లోని అనుభవజ్ఞులు, నిష్ణాతులతో అభ్యర్థులకు పరిచయం పెరుగుతుంది. వారి సహాయ సహకారాలు, శిక్షణ, పర్యవేక్షణలతో మరింత సాంకేతిక నైపుణ్యాన్ని సాధించి ఉద్యోగావకాశాలను మెరుగు పరచుకోవచ్చు. అంతేకాకుండా నేటి, రేపటి సమాజ అవసరాలకు ఉపయోగపడే విధంగా టెక్నాలజీని అభివృద్ధి చేయగలిగిన సామర్థ్యాన్ని కూడా పొందుతారు. అంతేకాకుండా ఇంటర్‌నెట్ వేదికగా ఈ-కామర్స్ సేవల రంగంలో కూడా ఉన్నత ఉద్యోగాలతో కెరియర్‌ని ప్రారంభించవచ్చు.

ఎందుకీ స్కాలర్‌షిప్‌లు?

చైనా తర్వాత స్మార్ట్‌ఫోన్‌లు అత్యధికంగా వినియోగంలో ఉన్న భారతదేశంలో ఇంటర్‌నెట్ అందరికీ అందుబాటులోకి తెచ్చి తమ సేవలను విస్తరించాలని గూగుల్ భావిస్తోంది. ప్రపంచంలోని వివిధ ఉత్పత్తులు భారతదేశ అవసరాలకు ఉపయోగపడే విధంగా చూడటం, భిన్న అభిరుచులు, సంస్కృతుల సమాహారమైన మన దేశానికి విలువైన, ఉపయుక్తమైన కంటెంట్, వీడియోలను అందించాలనుకుంటోంది. వివిధ స్థానిక భాషల్లో ఈ సేవలు అందించాలని గూగుల్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందుకోసం నిపుణుల అవసరం ఉంటుంది. అందులో భాగంగానే శిక్షణ ఇవ్వనుంది. తద్వారా ఉద్యోగావకాశాలు కూడా పెరుగుతాయి.

డిగ్రీలో చేరి ఉంటే చాలు!

అభ్యర్థికి 18 సంవత్సరాలు నిండి ఉండాలి. ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయంలో కంప్యూటర్‌సైన్స్ లేదా ఇతర అనుబంధ రంగానికి సంబంధించి డిగ్రీస్థాయిలో ప్రవేశం పొంది ఉండాలి. గూగుల్ సంస్థ కంప్యూటర్‌సైన్స్ లేదా దాని అనుబంధ బ్రాంచిలో అభిరుచి ఉన్న విద్యార్థులకు స్కాలర్‌షిప్ ఇస్తోంది. ఈ రంగంలోని కొత్త కోర్సులను ఆన్‌లైన్‌లో నేర్చుకునే అవకాశం కల్పిస్తోంది. అయితే అభ్యర్థులు ఇప్పటికే విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొంది ఉండాలి.

నీలమేఘశ్యాం దేశాయి
ACE ఇంజినీరింగ్ కళాశాల

దరఖాస్తు పద్ధతి

ఉడాసిటీ, ప్లూరల్‌సైట్‌లకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి ఇంకా సమయం ఉంది. ఈ కింది లింక్‌ల ద్వారా విద్యార్థులు తమ వివరాలను నమోదు చేసుకోవచ్చు.

https://in.udacity.com/ google-india-scholarships
https://app.pluralsight.com/id?

అంతర్జాతీయ శిక్షణ

ఆండ్రాయిడ్, మొబైల్ ఇంటర్‌నెట్‌లకు సంబంధించి వివిధ టూల్స్‌పై నాణ్యమైన అంతర్జాతీయ శిక్షణ ఉంటుంది. ఉడాసిటీలో కోర్సు రెండు దశలుగా ఉంటుంది. మొదటి దశలో ఆరు నెలలపాటు ఉచిత శిక్షణ ఇస్తారు. నాలుగు కోర్సుల్లో ఏదైనా ఒకదానికి అభ్యర్థి నమోదు చేసుకోవచ్చు. ఆరునెలల శిక్షణ పూర్తయిన తర్వాత ప్రతిభను ప్రదర్శించిన 1000 మంది విద్యార్థులకు పూర్తి స్కాలర్‌షిప్‌తో రెండో దశ శిక్షణ ఉంటుంది. దీనితోపాటు విద్యార్థి నేర్చుకున్న నైపుణ్యంలో నానో డిగ్రీని ప్రదానం చేస్తారు. దీంతో పాటు ఉద్యోగం కూడా ఇంచుమించు ఖరారు అయినట్టే.

ఉడాసిటీ

ప్రధానంగా ఆండ్రాయిడ్, డేటా సైన్స్, డేటా అనలిటిక్స్, కృత్రిమ మేధ వంటి పదహారు రంగాల్లో వివిధ సర్టిఫికెట్ కోర్సులను ఉడాసిటీ వెబ్‌సైట్ అందిస్తోంది. ఆన్‌లైన్ శిక్షణలను కొన్నింటిని ఉచితంగానూ, మరికొన్నింటిని నానో డిగ్రీ పేరుతో కొంత రుసుంతోనూ అందిస్తోంది. నైపుణ్యాలను పెంచుకుని, అధునాతన టెక్నాలజీల్లో కెరియర్ ప్రారంభించాలనుకునే వారికి ఉడాసిటీ చక్కటి వేదిక. విద్యార్థులు, డెవలపర్లకూ అవకాశాలు ఉన్నాయి. అమెరికాలోని ప్రముఖ జార్జియాటెక్ విశ్వవిద్యాలయం నుంచి కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్ చేసే అవకాశం కూడా ఉంది.



ప్లూరల్‌సైట్

సాఫ్ట్‌వేర్, ఐటీ రంగాలతోపాటు సృజనాత్మకతకు అవకాశం ఉన్న సివిల్, మెకానికల్, ఆర్కిటెక్చర్, మేనేజ్‌మెంట్ వంటి వృత్తి విద్యా రంగాల్లో కూడా వివిధ కోర్సులను ఆన్‌లైన్‌లో ప్లూరల్‌సైట్ సంస్థ అందిస్తోంది. ప్రస్తుత టెక్నాలజీల్లోనే కాకుండా సమీప భవిష్యత్తులో ఉద్యోగాలు, వ్యాపారాలు, పరిశ్రమలకు ఉపయోగపడే టెక్నాలజీలను గుర్తించి కోర్సులు రూపొందించి ప్లూరల్‌సైట్ శిక్షణ ఇస్తోంది. అయితే ప్రస్తుతం గూగుల్ సంస్థ ద్వారా ఈ రెండు సంస్థలు కూడా ఆండ్రాయిడ్, జావా రంగాల్లోనే కోర్సులను స్కాలర్‌షిప్‌ల ద్వారా నిర్వహిస్తున్నాయి. ఈ కోర్సులను ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత స్థాయుల్లో అందిస్తున్నారు.



విశ్లేషణ

'క్యాట్ వాక్' కాదు కష్టమూ లేదు!

ప్రతిష్ఠాత్మకమైన ఐఐఎంలలో ప్రవేశానికి వీలుకల్పించే కామన్ అడ్మిషన్ టెస్ట్ (క్యాట్) ఇటీవలే జరిగింది. ఈ ప్రశ్నపత్రం తీరు ఎలా ఉంది? ఏ అంశాలకు ప్రాధాన్యం లభించింది? మేనేజ్‌మెంట్ కోర్సుల్లో ప్రవేశించదలిచిన విద్యార్థులు ఈ దశ తర్వాత వేటిపై దృష్టిపెట్టాలి?

ఏటా అనూహ్యమైన అంశాలతో ఆశ్చర్యపరిచే క్యాట్ ప్రశ్నపత్రంలో అలాంటివి ఉంటాయని ఈ ఏడాది కూడా విద్యార్థులు ఎదురుచూశారు. ముఖ్యంగా క్లిష్టత విషయంలో ఊహించినంత ఆశ్చర్యమేమీ కలిగించలేదు క్యాట్-2017 ప్రశ్నపత్రం. విద్యార్థుల అభిప్రాయాలు వెల్లడైనకొద్దీ అవి రకరకాల స్పందనల కలగలుపుగా ఉన్నాయి. వెర్బల్ ఎబిలిటీ, రీడింగ్ కాంప్రహెన్షన్, క్వాంటిటేటివ్ ఎబిలిటీల నుంచి సాధించగలిగిన కొద్ది ప్రశ్నలు వచ్చాయి. అయితే లాజికల్ రీజనింగ్ & డేటా ఇంటర్‌ప్రెటేషన్ మాత్రం దానికి విరుద్ధంగా ఉంది. కొన్ని మాత్రమే చేయగలిగినవి వచ్చాయి. అందువల్ల డేటా ఇంటర్‌ప్రెటేషన్ & లాజికల్ రీజనింగ్‌ను చేయటం కష్టంగా అనిపించిందని చాలామంది విద్యార్థులు అభిప్రాయపడ్డారు.

క్లిష్టమైన డేటా ఇంటర్‌ప్రెటేషన్ అండ్ లాజికల్ రీజనింగ్ విభాగం, సాధించగలిగేలా ఉన్న క్వాంటిటేటివ్ ఎబిలిటీ, వెర్బల్ ఎబిలిటీ అండ్ రీడింగ్ కాంప్రహెన్షన్ విభాగాలను బట్టి ఈ ఏడాది క్యాట్ కటాఫ్ మార్కులు గత ఏడాది కంటే కొంచెం తక్కువగా ఉండే అవకాశాలున్నాయి.

స్థూలంగా చూస్తే... స్లాట్-1, స్లాట్-2లు రెండిట్లోనూ క్లిష్టత స్థాయి ఒకేరకంగా ఉంది. అయితే స్లాట్-2 రాసిన విద్యార్థుల్లో ఎక్కువమంది స్లాట్-1 రాసినవారితో పోలిస్తే డేటా ఇంటర్‌ప్రెటేషన్ అండ్ లాజికల్ రీజనింగ్‌ను సంతృప్తిగా రాసినట్టు చెప్పారు. ఇది మెరుగైన స్కోర్లు/పర్సంటైల్‌గా ఎంతవరకూ మారతాయో చూడాల్సివుంది.

వెర్బల్ ఎబిలిటీ అండ్ రీడింగ్ కాంప్రహెన్షన్

చాలామంది అభ్యర్థులు భయపడే విభాగమిది. కచ్చితత్వం విషయంలో సంతృప్తిగా లేకపోవడమే అందుకు కారణం. రీడింగ్ కాంప్రహెన్షన్‌లో వాడిన భాష, అంశం రెండూ సులువుగానే ఉన్నాయి. కాబట్టి ఈ విషయంలో అభ్యర్థులు సంతోషంగా ఉన్నారు. ఇందులో 3 ప్యాసేజీలు, ఒక్కోదానికి ఆరు ప్రశ్నల చొప్పున, రెండేమో మూడు ప్రశ్నల చొప్పున ఉన్నాయి. రీడింగ్ ప్యాసేజెస్ సులువుగా ఉన్నప్పటికీ, చాయిస్‌లు కఠినంగా ఇచ్చారు. ఎక్కువ భాగం తర్కంతో కూడి ప్రశ్నలుండటం, ఇచ్చిన ఆప్షన్లు కూడా ఒకదానితో మరొకటి దగ్గరగా ఉండటంతో కొన్నిసార్లు ప్యాసేజీని, దానిలోని సంబంధిత భాగాన్ని చాలాసార్లు చదవాల్సి వచ్చింది.

వెర్బల్ ఎబిలిటీలో సగానికిపైగా ప్రశ్నలు మల్టిపుల్ చాయిస్ తరహావి కాకపోవడంతో వీటికి రుణాత్మక మార్కులు లేవు. దీంతో చాలామంది విద్యార్థులు వాటిని రాయటానికి ఆసక్తి చూపారు. ఈ విభాగంలో రాయదగ్గ ప్రశ్నల సంఖ్య సుమారు 20-22.

డేటా ఇంటర్‌ప్రెటేషన్ అండ్ లాజికల్ రీజనింగ్

ఈ విభాగానికి సంబంధించి క్యాట్- 2016 కఠినతా స్థాయి విషయంలో ఒక ప్రమాణాన్ని నెలకొల్పింది. కానీ ఈసారి ప్రశ్నపత్రం దాన్ని అధిగమించడం విశేషం. గత సంవత్సరంతో పోలిస్తే డేటా ఇంటంప్రెటేషన్ అండ్ లాజికల్ రీజనింగ్ ఈ ఏడాది చాలా కష్టంగా వచ్చింది. విభాగంలోని మొత్తం ప్రశ్నలూ చాలా కష్టంగా, నిడివితో, తికమకపెట్టేలా ఉన్నాయి. సాఫీగా, తేలికగా చేయగలిగిన సెట్ ఒక్కటి కూడా లేదు. నిజానికి, కొన్ని సెట్లలో 1-2 ప్రశ్నల కంటే ఎక్కువ చేయలేని పరిస్థితి, మిగతా వాటిని ముట్టుకోవడమూ కష్టమే. మొదటి స్లాట్‌లో రాసినవారికి పరిచయమున్న ప్రశ్నలు ఒక్కటీ కనిపించలేదు. రెండో స్లాట్‌లో రాసిన విద్యార్థులు మాత్రం ఒక ప్రామాణిక తరహా సెట్‌ను చూసినట్టు చెప్పారు. ఈ విభాగంలో రాయదగ్గ ప్రశ్నల సంఖ్య సుమారు 8-10.

రామనాథ్ కనకదండి
కోర్స్ డైరెక్టర్,T.I.M.E.

క్వాంటిటేటివ్ ఎబిలిటీ

ఈ ఏడాది క్యాట్‌లో విస్మయం కలిగించే విషయం- క్వాంటిటేటివ్ ఎబిలిటీ విభాగం చాలా తేలికగా రావడం. బేసిక్ అరిథ్‌మెటిక్ నుంచి ప్రశ్నలు గమనించదగ్గ స్థాయిలో ఎక్కువగా వచ్చాయి. ఇది ఒకరకంగా ఈ విభాగంలో బలహీనంగా ఉన్నవారికి సంతోషకర విషయమే. చాలా తక్కువ స్థాయిలో కఠిన ప్రశ్నలున్నాయి. కాబట్టి, విద్యార్థులు ఎక్కువ ప్రశ్నలు రాయగలిగేలా ఉంది. రెండు స్లాట్లలోనూ ఇదే పరిస్థితి కనిపించింది. ఏదేమైనా కొన్ని ప్రశ్నలు యుక్తితో ఛేదించాల్సినవిగా ఉన్నాయి. వీటి విషయంలో అభ్యర్థులకు జాగ్రత్త అవసరమైంది.

ఈ విభాగంలో చేయదగిన ప్రశ్నలు చాలా ఉన్నాయి. కానీ, గమనించాల్సిన విషయమేంటంటే.. ఈ విభాగం సరిగ్గా చాలా కఠినమైన లాజికల్ రీజనింగ్ అండ్ డేటా ఇంటర్‌ప్రెటేషన్ (ఎల్ఆర్‌డీఐ) తర్వాత వస్తుంది. ఎల్ఆర్‌డీఐ ప్రశ్నలను చూసిన తరువాత బాగా చేయగలిగే మానసిక స్థితిలో అభ్యర్థులు ఉండకపోవచ్చు. ఫలితంగా ఈ విభాగం నుంచి వారు సాధించగల స్కోరు తగ్గే అవకాశమూ లేకపోలేదు. కాబట్టి ఈ విభాగాన్ని తేలిక-మధ్యస్థమైనప్పటికీ.. చివరకు మధ్యస్థంగానే చెప్పుకోవాలి. ఈ విభాగంలో రాయదగ్గ ప్రశ్నల సంఖ్య సుమారు 20-22.

మొత్తంగా, క్వాంటిటేటివ్ ఎబిలిటీ తమకు సరిగా రాదనుకునే నాన్ ఇంజినీరింగ్, ఈ విభాగంలో బలహీనంగా ఉన్నవారికి సులభంగా ఉన్న క్యూఏ పేపర్ కారణంగా క్యాట్ కొంత సులభంగా అనిపించవచ్చు. అలాగే, మరీ కఠినంగా లేని వెర్బల్ ఎబిలిటీ అండ్ రీడింగ్ కాంప్రహెన్షన్ విభాగం ఇంగ్లిష్‌లో అంతగా పట్టు లేదని భావించేవారిలో మరింత విశ్వాసాన్ని పెంపొందించి ఉండవచ్చు. ఇటువంటి విద్యార్థులకు పరీక్షను మరింత చేరువ చేయడంలో ఐఐఎంలు విజయం సాధించాయని చెప్పుకోవచ్చు. ప్రసిద్ధ బీ స్కూళ్లలో మేనేజ్‌మెంట్ కెరియర్‌ను మలచుకునే విద్యార్థుల సంఖ్య ఈ తరహా క్యాట్ ప్రశ్నపత్రం తీరుతో మరింత పెరిగే అవకాశం ఉంది!

క్యాట్-2017 రాసిన విద్యార్థులు ఐఐఎఫ్‌టీ, శ్నాప్, గ్జాట్ మొదలైన ఎంబీఏ ప్రవేశపరీక్షలపై దృష్టిపెట్టాలి. క్యాట్ తర్వాతి దశలైన రిటన్ ఎబిలిటీ టెస్ట్ (ఎస్సే), గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్‌వ్యూలకు సిద్ధమవటం ఆరంభించాలి. ఈ దశలో జీకే, కరంట్ అఫైర్స్‌కు తయారవటం అవసరం!

క్యాట్–2017 కటాఫ్ మార్కులు (అంచనా)

మొదటి (ఫోర్‌నూన్) స్లాట్				మొత్తంగా	
పర్సంటైల్	వీఏఆర్‌సీ	డీఐఎల్ఆర్	క్యూఏ	పర్సంటైల్	మొత్తం
85	39±1	14±1	38±1	97.5	128±4
95	51±2	20±2	52±2	99	140±4
99	63±2	28±2	65±2		
రెండో (అఫ్టర్‌నూన్) స్లాట్				**మొత్తంగా**	
పర్సంటైల్	వీఏఆర్‌సీ	డీఐఎల్ఆర్	క్యూఏ	పర్సంటైల్	మొత్తం
85	39±1	19±1	42±1	97.5	135±4
95	51±2	25±2	56±2	99	148±4
99	63±2	32±2	69±2		

ఏ విభాగం ఎలా?

విభాగం	ప్రశ్నలు	నాన్ ఎంసీక్యూలు	క్లిష్టత స్థాయి
వెర్బల్ ఎబిలిటీ అండ్ రీడింగ్ కాంప్రహెన్షన్	34	7	మధ్యస్థం-క్లిష్టం
డేటా ఇంటర్‌ప్రెటేషన్ అండ్ లాజికల్ రీజనింగ్	32	8	క్లిష్టం
క్వాంటిటేటివ్ ఎబిలిటీ	34	11	మధ్యస్థం
మొత్తం	100	26	మధ్యస్థం-క్లిష్టం

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

పోస్టుల సంఖ్య: 04
1) రిసెర్చ్ ఆఫీసర్ (లాంగ్వేజ్)/ లింగ్విస్ట్: 01
2) డిప్యూటీ డైరెక్టర్ (మెడికల్): 01
3) రిసెర్చ్/ప్లానింగ్ ఆఫీసర్: 01
4) డిప్యూటీ డైరెక్టర్ (ఈఆర్): 01
అర్హత: మాస్టర్స్ డిగ్రీ.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.
ఎంపిక విధానం: ఇంటర్వ్యూ ద్వారా.
చివరితేది: 14.12.2017.
వెబ్‌సైట్: www.upsc.gov.in

ఎన్ఐఈఎల్ఐటీ

ఖాళీల సంఖ్య: 29
1) డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్: 02
2) అప్లికేషన్ మేనేజర్: 01
3) నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్: 01
4) డేటాబేస్ అడ్మినిస్ట్రేటర్: 01
5) డేటా ఎంట్రీ ఆపరేటర్: 15
6) అడ్డా ఫీ కలెక్టర్: 09
అర్హత: 60 శాతం మార్కులతో బీఈ/బీటెక్ (కంప్యూటర్ సైన్స్/ఐటీ/ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్)/ఎంసీఏ/ఎంఎస్సీ.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.
ఎంపిక విధానం: రాతపరీక్ష, టైపింగ్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా.
చివరితేది: 03.12.2017.
వెబ్‌సైట్: www.nielit.gov.in

అస్సాం రైఫిల్స్

ఖాళీల సంఖ్య: 754
టెక్నికల్ ట్రేడ్స్‌మెన్
1) గ్రూప్-బి పోస్టులు: 58
2) గ్రూప్-సి పోస్టులు: 696
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత. ఇంగ్లిష్/హిందీ టైపింగ్ తెలిసి ఉండాలి. డిప్లొమా (స్టెనోగ్రఫీ), డిప్లొమా (రేడియో, టెలివిజన్ టెక్నాలజీ/ఎలక్ట్రానిక్స్/ టెలికమ్యూనికేషన్స్/ కంప్యూటర్/ ఎలక్ట్రికల్/మెకానికల్ ఇంజినీరింగ్/డొమెస్టిక్ అప్లయన్సెస్)
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.
ఎంపిక విధానం: ర్యాలీ ద్వారా.
చివరితేది: 20.12.2017.
రిక్రూట్‌మెంట్ ర్యాలీ తేది: 05.01.2018
వెబ్‌సైట్: www.assamrifles.gov.in

ప్రవేశాలు

యూనివర్సిటీ ఆఫ్ కలకత్తా

కోర్సు: ఎంఎల్ఐఎస్సీ
సీట్లసంఖ్య: 27
కోర్సు వ్యవధి: 2 సంవత్సరాలు
అర్హత: బీఎల్ఐఎస్సీ.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్.
చివరితేది: 11.12.2017
వెబ్‌సైట్: www.caluniv.ac.in

వాక్‌ఇన్

ఈఎస్ఐసీ మెడికల్ హాస్పిటల్, రూర్కీ

ఖాళీల సంఖ్య: 05
1) పార్ట్‌టైమ్ స్పెషలిస్ట్: 01
విభాగం: ఆర్థోపెడిక్స్.
2) సీనియర్ రెసిడెంట్స్: 04
విభాగాలు: జనరల్ మెడిసిన్/క్యాజువాలిటీ, ఆర్థోపెడిక్స్, సర్జరీ, అబ్‌స్టేట్రిక్స్ & గైనకాలజీ
అర్హత: సంబంధిత పీజీ డిగ్రీ/డిప్లొమా.
వాక్‌ఇన్ తేది: 13.12.2017.
వెబ్‌సైట్: www.esic.nic.in

ఫెలోషిప్స్

ఐఐఎస్ఈఆర్‌బీ

జూనియర్ రిసెర్చ్‌ఫెలో
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ డిగ్రీ. నెట్/గేట్ ఉత్తీర్ణత.
దరఖాస్తు విధానం: ఈమెయిల్ ద్వారా
చివరితేది: 02.12.2017
ఈమెయిల్: varun.c@iiserb.ac.in
వెబ్‌సైట్: www.iiserb.ac.in

పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం www.eenadupratibha.net చూడవచ్చు.